# ఏ 'ఇజం'లోకి ఇమడని ఆహారసమస్య!

## వ్యవసాయ ఆహారసమస్యను పరిష్కరించిన దేశంలేదు

దావా పోతే పోయెగాని, మా స్థిదరు మాత్రం నందుపోనియక, బల్లగుద్ది వాదించాడులే!— అని ఒక వ్యాఖ్యరోగి వ్యాఖ్యానించిన హాస్యోక్తి నేటి మన ఆహార సమస్యాపరిశీలనకు సరిపోతుంది. పత్రికలన్నీ తిరగవేయండి— దినపత్రికలను, వారపత్రికలను, పక్షపత్రికలను, మాస పత్రికలను — అందలి వృత్తాంతాల్ని, సమీక్షాపూర్వకమైన వ్యాసములను, వ్యాసరాజములను పఠించి, వాటి సారాంశాన్ని తీర్మానించుకోండి. ఇందుమూలంగా తేలిందేమిటి?

ధాన్యం దాగివున్నదనుకున్నాంగాని, ఎవరిదగ్గరా అంతటి నిల్వలులేవే? వ్యాపారులగిడ్డంగుల్లో లేక ఇతర రహస్య ప్రదేశాల్లో ఎంతో ధాన్యం లేక బియ్యం-గోధుమ పిండి నిల్వవుందనుకున్నాంగాని, వాస్తవంగా అటువంటిదేమీ విశేషంగా కన్పించడంలేదే?— ఇదివరకు ఇన్నాళ్ళూ ప్రభుత్వము కొండనుత్రవ్వి ఈ ఎలుకనుపట్టింది! షెబాష్!

ఇంకొకసంగతి వెల్లడయినది. గుజరాత్ బంద్, బొంబై బంద్, మహారాష్ట్ర బంద్, భారత్ బంద్ (రానున్నది!) క్రియాకలాపాలవల్ల ఒకముద్దఅన్నం యెవరికొంతుక లోనైనా పోయేటట్లున్నదా అని దమారమి పత్రికలన్నీ (కేవలం ఆందోళనపై జీవించేవి మినహా) అడుగుతూవుంటే ఒక్క ప్రతిపక్షనాయకుడైనా సరియైన సమాధానం చెప్పలేదు. చెప్పలేడు. జనవ్యతికి ఆందోళనతప్పదు. ప్రజలకు తిండికి తిప్పలు రాగా, వాండ్లను రెచ్చగొట్టడం ప్రతిపక్షాల కర్తవ్యంకాదా! ఇంతకంటే వాండ్లు నిజంగా అజాగ్రత్తవుండరు.

కాని ధరలో?


రైతులకన్నివిధాలా నదుపాయాలు నమకూర్చి, ఎరువులిచ్చి, అప్పులిచ్చి, లాభసాటి వ్యవసాయంనేర్పి, కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యము ఆశీస్తానుసారం అన్నిచేస్తే, (మంత్రివర్యుని వ్యాసరాజం, 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' 16-8-64) ధాన్యం త్వరపడి వ్యవసాయకుడు విక్రయించడు. పంట యెక్కువగాపండితే, ధర తక్కువైనా, యెక్కువపంటవల్ల మంచిఆదాయం వచ్చేట్లుంటే అతడు ధాన్యాన్ని మార్కెటుకు పంపుతాడు. అంత పంట పండకపోతే, మంచిధర వచ్చినదాకా ఆగుతాడు. ప్రభుత్వము సేకరించదలిచితే, గిట్టుబాటు ధర యివ్వవలెను.

ఆ ధరను వినియోగదారులు భరించలేకపోతే ప్రభుత్వం సబ్సిడీఇవ్వకతప్పదు. ధర ఎక్కువైందని కేకలు పెండితే, ఇంకా



కీ. శే. ఐన్‌స్టీన్ సిద్ధాంతాల్లోని లోపాలను సరిచేస్తూ బ్రిటిష్ శాస్త్రవేత్త ఫ్రెడ్ హోయల్‌తో కలిసి నూతన గురుత్వాకర్షణశక్తి సిద్ధాంతాన్ని ప్రతిపాదించి ప్రపంచశాస్త్రజ్ఞులను కదిలించిన భారతీయ గణిత శాస్త్రజ్ఞుడైన పాతికేళ్ల యువకుడు

డా. జయంతి విష్ణు నర్లేకర్



ఒరిస్సాలోని హీరాకుడ్ జల విద్యుత్కేంద్రంలోని 132 కిలోవాట్ల విద్యుత్ ప్రసారశిఖరం

**వారం...వారం...**

**దేశద్రిమ్మరి**

## ప్రతిపక్షాలుతాముబాధ్యతకలవనిపించుకోవాలె

ఇప్పట్లో చేయగలిగిందేమిటి?

ఈ పక్షాలలో దేనిచేతికి ప్రభుత్వం వచ్చినా, ఆహారసమస్యను యింతకంటె సవ్యంగా పరిష్కారంచేయగల నమ్మకం లేదు. అటువంటప్పుడు, ఆహారసమస్యను పరిష్కరించలేని ప్రభుత్వం పోవలెనని బిగ్గరగా కేకలువేయక మరేంచేయమంటారు? ఇందువల్ల ప్రభుత్వంపై ఒత్తిడి అధికమవుతుంది. ప్రజానీకంలో జాగృతి కలుగుతుంది.

మొత్తాన ఆహారసమస్య పార్టీలకతీతమై అన్నిపార్టీల బండారాలను బయట పెట్టింది.

* * *

ఇక, యేంకాను మనపని? భయం నాస్తి. నిల్వలప్రకటన పుత్తరువు జరిగింది. సహకారసంఘాలను, ఆహార పదార్థాలను నష్టయి చేయడానికి, కట్టుదిట్టంచేస్తారు. ఆహారసేకరణ జరుగుతుంది. రేషనింగ్ రావచ్చును.

సేకరణ ఇంటా బయటాకూడా జరుగుతున్నది. ఈసారి నిల్వల విషయంలో ధర ఎక్కువవుతుంది. దానికితోడు ద్రవ్యోల్బణం యెక్కువవుతుంది.

* * *

ఇంతకూ ఈ ధరల హెచ్చింపుకు ముఖ్యకారణం విన్నారా? ఇతరదేశాలలో

—కొరవ 9-వ పేజీలో


సాంగత్యానికి – సాన్నిహిత్యానికి సమానంగా వుండాలి.



రాయపరపు శంకరయ్య అండ్ సన్సు

CLOTH MERCHANTS

ట్రంకురోడ్డు (TF 138) నెల్లూరు.


# జాన్సన్ సమయస్ఫూర్తి, క్రూషేవ్ నిదానం టాంకీ పరిస్థితిని కాపాడినవి

**లోకవృత్తం**

'లోకసంచారి'

సైప్రస చరిత్రలో కొత్త అధ్యాయం ఆరంభం కానున్నది. భూమి సంసిద్ధంగానే వున్నది. ఎనోసిస్ తో ఆరంభమైన ఉద్యమం దానితోనే అంతమవుతుందికాబోలు! ఎనోసిస్ అనగా గ్రీస్‌తో కలయిక. ఆ ఉద్యమాన్ని నడిపించింది జనరల్ గ్రివాస్. ఆనాడు గెరిల్లా పోరాటం నడిపించిన ఆ గ్రివాస్ నేడు సైప్రస్ సర్వసేనాపతి అయినాడు. బ్రిటిష్ రాజనీతిజ్ఞులు ప్రస్తుతం ఎనోసిస్ మంచిదే అనే అభిప్రాయంలో వున్నారు! వారు దీనిని విరోధించనందువల్లనే, సైప్రస్ రక్తసిక్తమైపోయింది. ఈ మార్పుకుగల హేతువు?

మకారియోస్ రాజ్యంలో అల్పసంఖ్యాకులైన టర్కీలకు భద్ర స్థానం లేదని తేలింది. పర్యవసానం గ్రీస్–టర్కీల సంప్రదింపు—సైప్రస్ మూలాన. అదీగాక ఈ రాజ్యం అలీనవిధానాన్ని అవలంబిస్తుందట! రెండవ అపరాధం, రష్యాతో యుద్ధసంపత్తిని ఆత్మసంరక్షణార్థం ఈ రాజ్యం కోరింది, రష్యా ఇస్తానన్నది!

సైప్రస్ గ్రీస్‌లో కలిస్తే, గ్రీస్‌తోపాటుగా అది నాటో లో పడిపోతుంది. మకారియోస్ అధిక ప్రసంగం ఆగిపోతుంది. ఇదీ బ్రిటిష్ ప్రభుత్వుల ఆలోచన. అమెరికా దీనిని ఆమోదించవచ్చును. సైప్రస్‌లోని రెండు బ్రిటిష్ ఆశ్రయాలు బ్రిటిష్ ఆధీనంలోనే అప్పుడు నిరాటంకంగా వుండగలవు.

సైప్రస్‌లో ఒక భాగాన్ని ఆ సీమలోని గ్రీకులకు రెండవ భాగాన్ని టర్కీలకు ఇప్పించవలెనని ఒకప్పుడు బ్రిటిష్ ఆలోచించి వుండెను. ఇప్పుడు ఒక భాగాన్ని గ్రీస్‌లోనే కలిపి, రెండవ దానిని టర్కీతో కల్పడమో లేక టర్కీ బాధ్యతపై దానిని ఒక చిన్న సీమగా నిల్పడమో జరుగుతుంది. ఇందులో టర్కీకి కొంత పరిహారం కూడా లభ్యమవుతుందట.

ఐక్యరాజ్య సమితి పెత్తనం ఎవరికీ అక్కరలేదు. కాశ్మీర్ విషయంలో రాజాజీ చెప్పినట్లు, సైప్రసును బలానకిస్తామంటే, అంతా వకవక నవ్వుతారు. దేశ దేశాల శాంతిని కాపాడటం ఐరాస ధర్మం. అంతేగాని, ఇంకో రాజ్యాన్ని పాలించడం కాదు. కాంగోను పాలించి, విడిచింది గదా!

తాత్కాలికంగా (ఈ పంక్తులు దసరాల వంటేలోపుగా అక్కడ ఏమైనా

—కొరవ 8-వ పేజీలో

